www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 30 నవంబర్ 2023

రెండో రోజూ ఏనుగుల దాడులు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని రంగంవారిపల్లి పంచాయతీ పొలిమేరలలో వ్యవసాయ పొలాలపై ఏనుగుల గుంపు మంగళవారం రాత్రి దాడి జరిగినది. ఈ దాడిలో భాస్కరకు చెందిన రెండు ఎకరాల కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట, వెంకటేష్‌కు చెందిన అరె ఎకరా టమోటా పంట, రత్నప్పకు చెందిన అరెకర బీన్స్ తోటను తిని తొక్కి నాశనం చేశాయి. ఏనుగుల దాడిలో దాదాపు రూ.2లక్షలు పంట నష్టం వచ్చిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని రైతులు కోరారు. అటవీశాఖ అధికారులు పంట పొలాలపై ఏనుగులు దాడిని నివారించాలని, కంచెను ఏర్పాటు చేయాలని కోరారు.

నత్తనడకన గృహనిర్మాణాలు

- రెండు నెలలుగా అందని బిల్లులు
- ఆసక్తి చూపని లబ్దిదారులు
- ఎప్పటికి పూర్తయ్యేనో ఇళ్లు..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా జగనన్న కాలనీల పేరుతో పేదలందరికీ ఇండ్లు, సంపూర్ణ గృహనిర్మాణ పథకం పేరుతో ప్రారంభించిన జగనన్న కాలనీల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. పేదల ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన భూముల ఊరికి దూరంగా కొండలు గుట్టలు కావడం, ఇల్లు నిర్మించుకుందామన్నా మౌలిక వసతులు లేకపోవడతో అనేక మంది లబ్దిదార్లు నిర్మాణం పట్ల ఆసక్తి చూపడం లేదు. ఇంటి నిర్మాణం కోసం అర్బన్ ప్రాంతాల్లో రూ.1,80,000, రూరల్ ప్రాంతాల్లో ఇచ్చే రూ.1,50,000 ఏమాత్రం సరిపోవడం లేదంటున్నారు. సిమెంట్, స్టీల్, మేస్త్రీ, ఇటుకలు, ఇసుక ఇలా అన్ని రకాల నిర్మాణ సామగ్రి ధరలు పెరగడం వల్ల ప్రభుత్వం గృహనిర్మాణం కోసం ఇచ్చే రుణంతో సంగం ఇల్లు కూడా పూర్తి చేయాలేని పరిస్థితి నెలకొందటున్నారు. నివాసయోగం కాని ప్రాంతాల్లో స్థలాలు కేటాయించడమే జగనన్న కాలనీల్లో ఇండ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదంటున్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే రుణం పెంచడంతో పాటు మౌలిక వసతులను కల్పించాలని కోరుతున్నారు.

రెండు నెలలుగా అందని బిల్లులు

చిత్తూరు జిల్లాలో 73,584 గృహాలు జగనన్న కాలనీల పేరుతో మంజురు చేశారు. ఇందులో 71,422 మంది గృహ నిర్మాణం చేసుకుంటామని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వివిధ కారణాలతో 2,162 మందికి ఇంటి స్థలం మంజురు చేసినా గృహనిర్మాణం కోసం రుణం మంజురు కాలేదు. గృహ నిర్మాణశాఖ లెక్కల ప్రకారం జిల్లాలో గృహ నిర్మాణాలు 89.76 శాతం ఉంది. దాదాపు 3,796 గృహాలు బిబిఎల్, 11,891 బెస్మెంట్ లెవల్, 5,886 రింటెల్ లెవల్, 4,062 రెంటెల్ లెవల్ (మోల్డింగ్ పూర్తిచేసి) గృహాలున్నాయి. ఈలెక్కన 44,208 గృహాలు మాత్రమే పూర్తి అయ్యాయి. 66,049 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. 1,500లకు పైగా జగన్న కాలనీల్లో గృహనిర్మాణాలు ఇంకా ప్రారంభం కాలేదు. నిర్మాణం ఉన్న గృహాలు రెండు నెలలగా ప్రభుత్వం బిల్లులు మంజురు చేయడం లేదు. ఫలితంగా అసంపూర్ణంగా ఉన్న గృహాలు ప్రభుత్వం బిల్లులు మంజురు చేయకపోవడంతో లబ్దిదార్లు గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు ఆసక్తి చూపడం లేదు.

జిల్లాకు 2020-21 ఆర్థిక సంవత్సరంలో జగనన్న కాలనీల పేరుతో ప్రభుత్వం జిల్లాలో 73,584 గృహాలు మంజురు చేసింది. 2023 మార్చి నాటికీ పూర్తి చేయాలనే లక్ష్యం పెట్టుకున్నారు. ఇప్పటికే అనేక మార్లు సామూహిక గృహప్రవేశాలకు డెడ్‌లైన్ నిర్ణయించి వాయిదాలు వేసుకున్నారు. 26వేల గృహాలు నేటికి పునాదులకే పరిమితమయ్యాయి. ప్రస్తుత పరిస్థితుల్లో గృహనిర్మాణ సామగ్రి ధరలు పెరగడం, కూలీల ఖర్చులతో పోచ్చుకుంటే ప్రభుత్వం అందించే రుణం ఏపాటికీ సరిపోవడం లేదు. పైగా నిర్మాణ బిల్లులు చెల్లింపులు ఆగిపోవడంతో జగనన్న కాలనీ లబ్దిదార్లు ఇబ్బందులు పడుతున్నారు. అప్పుచేసి నిర్మాణాలు పూర్తి చేసినా ప్రభుత్వం నుండీ బిల్లులు వస్తాయా... రావా అనే సందేహం వెంటాడుతోంది.

రెండు నెలలుగా బిల్లులు రాలేదు...

- పద్మనాభం గృహ నిర్మాణశాఖ పీడి

జగనన్న కాలనీ లబ్దిదార్లకు రెండు నెలలుగా బిల్లులు అందని మాట వాస్తవమే. ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహనిర్మాణాలు వేగవంతం పూర్తిచేయాలని లబ్దిదార్లకు అవగాహన కల్పిస్తున్నాం. ఒక్కసారి ప్రభుత్వం నుండీ గృహనిర్మాణం కోసం రుణం మంజురైతే తప్పకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు చెల్లించడం జరుగుతుంది. గృహనిర్మాణం రుణం పెంచే అంశం ప్రభుత్వం చేయాలి.

ఇంటి వద్దకే నిత్యావసరాలు

ఏపి సివిల్ సప్లైస్ కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

దేశంలో మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్‌లో తెల్లరేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ వాహనాల ద్వారా నిత్యావసర సరుకులను ఇంటి వద్దనే పంపిణీ చేసే విధానానికి నాంది పలికిందని రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌పై రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులతో కలసి వివిధ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లు, ఎండియు ఆపరేటర్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సివిల్ సప్లైస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో గత కొన్ని శతాబ్ధాల నుండి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి పేదవానికి సమతుల్య పోషకాలతో కూడిన నిత్యావసర వస్తువులను పంపిణీ చేయుటకు నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్‌రెడ్డి తన ఎన్నికల పాదయాత్ర సందర్భంగా రేషన్‌షాపుల వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి మొబైలు వాహనాల ద్వారా నిత్యావసర సరుకులను ఇంటి వద్దకే సరఫరా చేసే కార్యక్రమం చేపట్టారన్నారు. మండలస్థాయిలో ఎంపిడిఓలు, తహశీల్దార్లు, వాలంటీర్లు, ఎఫ్‌పి షాపు డీలర్లతో ప్రతినెలా సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకుని క్లస్టర్‌ల వారీగా లోటుపాట్లను సవరించుకోవాలన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకుల నాణ్యత ప్రమాణాలు, నిర్దేశిత పరిమాణాలను పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి 5 నుండి 10 ఇళ్లకు ఒక ప్రదేశాన్ని నిర్దేశించుకుని నిత్యావసర సరుకుల పంపిణీ జరగాలన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద నిత్యావసర సరుకులను సరిగా తూకం వేసి ఇవ్వాలని, వస్తువుల తూకంలో అవకతవకలు ఉంటే డిఎం సివిల్ సప్లైస్ వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యం, చిరుధాన్యాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని, చెక్కర, గోధుమ పిండి, కందిపప్పును ప్రభుత్వం నిర్దేశించిన తక్కువ ధరలకు అందించడం జరుగుతున్నదని, కార్డుదారుల నుండి అధిక ధరలను వసూలు చేయకుండా చూడాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్‌లలో 31 మండలాలలో 1,379 ఎఫ్‌పిషాప్‌ల పరిధిలో 5,41,678 తెల్లరేషన్ కార్డులు దారులకు 336 ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ జరుగుతున్నదని, దీనితో పాటు 2,131 మిడ్ డే మీల్స్ కొరకు 174 సంక్షేమ వసతి గహాలకు, 2420 అంగన్వాడీ కేంద్రాలకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. డిఎస్ఓ శంకరన్, డిఎంసివిల్ సప్లైస్ మోహన్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి మురళి కష్ణ, డీఈఓ విజయేంద్ర రావు, డిపిఓ లక్ష్మీ, ఐసిడిఎస్ పిడి నాగశైలజ, చిత్తూరు, కుప్పం, పలమనేరు, నగరి ఆర్‌డిఓలు చెన్నయ్య, శ్రీనివాసులు, మనోజ్ కుమార్‌రెడ్డి, సుగుణ, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్ అరుణ్ కుమార్

1 నుంచి రెండో విడత 'జగనన్న పాలవెల్లువ'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జగనన్న పాలవెల్లువలో భాగంగా జిల్లాలో రెండో విడతలో ఆరు మండలాలలో 103 గ్రామాలలో పాలసేకరణ 2023 డిసెంబర్ 1 నుంచి ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నవరత్నాలలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న పాలవెల్లువ కార్యక్రమం గత రెండు సంవత్సరాలుగా చిత్తూరు జిల్లాలోని వెంకటగిరి, వి.కోట, రామకుప్పం, శాంతిపురం మండలాలలో పాడి రైతులకు లబ్ధి చేకూరుస్తుందని అన్నారు. ఈపథకం విస్తరణలో భాగంగా రెండవ విడతలో ఆరు మండలాలలోని (తవణంపల్లె, ఐరాల, బంగారుపాళ్యం, కార్వేటినగరం, నగరి, నింద్ర) ఇది వరకే ప్రకటించిన 103 గ్రామాలలో 2023వ సంవత్సరం డిసెంబరు 1వ తేదీ నుంచి పాలసేకరణ ప్రారంభం అవుతుందని తెలిపారు. అలాగే అమూల్ గిట్టుబాటు ధరను పాడి రైతులకు జరుగుతున్నదని, కావున పాడి రైతులందరూ ఆయా గ్రామాలలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ద్వారా అమూల్ సంస్థకు పాలుపోసి లాభదాయకమైన ధర ద్వారా లబ్ది పొందవలసిందిగా కలెక్టర్ తెలిపారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

యుటిఎఫ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి- వికోట: మండలంలోని ఉపాధ్యాయ యుటిఎఫ్ నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులుగా ఎంసీ.నిర్మల, అధ్యక్షులుగా డి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నిర్మల మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు నూతన కార్యవర్గం కషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సహా అధ్యక్షులుగా మునయ్య, ఎంసీ.రోజా, కోశాధికారిగా జిఎస్.కుమార్, మండల కార్యదర్శులుగా రవి, బాలకష్ణ, పవన్‌కుమార్, యవని ఎన్నికయ్యారు. వీరితో పాటు జిల్లా కౌన్సిలర్లుగా చంద్రశేఖర్, బిర్లా నాయుడు, మణి, లీలా కుమార్ ఎన్నికయ్యారు.

క్రీడల్లో రాణించి ప్రతిభ చూపండి : ఎంపి

క్రీడలను గురించి మాట్లాడుతున్న ఎంపి రెడ్డప్ప

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతిభ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహించున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటాలని ఎంపి రెడ్డప్ప తెలిపారు. బుధవారం డిసిసిబి చైర్‌పర్సన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి ఇంటికి విచ్చేసిన సందర్భంగా ఎంపి మాట్లాడుతూ డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహించే వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాట్మెంటన్, క్రికెట్ పోటీల్లో యువతీ, యువకులు ప్రతిభ కనబరిచి క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. వారి వెంట జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు మొగసాల రెడ్డప్ప, వైసిపి నాయకులు శైలేష్ చక్రవర్తి, రెడ్డి వీనస్ ఉన్నారు.

నేడు కనకదాస జయంతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం కలెక్టరేట్‌లోని వివేకానంద భవన్‌లో కనకదాస జయంతిని నిర్వహించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగుతుల సంక్షేమశాఖ అధికారి రబ్బాని బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో వెనుకబడిన కులాల సంఘాల నేతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అంగన్వాడీలకు 'ఎఫ్ఆర్ఎస్' రద్దు చేయాలి

ప్రజాశక్తి- పుంగనూరు : అంగన్వాడీ అక్క చెల్లెమ్మలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతాను అన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతల మిగిలిందని, అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8 నుండి జరిగే రాష్ట్ర సమ్మెకు జిల్లాలోని ప్రజానీకం మద్దతు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. బుధవారం పుంగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ల పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్ ఎమ్మెస్కే, ఎమ్మార్వో, ఎండిఓ రాజకీయ నాయకులు కూడా అనేకమంది విజిట్ పేరుతో అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోగా ఎఫ్ఆర్ఎస్ యాప్‌తో పాటు కొత్తకొత్త యాపులు తీసుకొచ్చి అంగన్వాడీలపై అదనపు భారం మోపడం దుర్మార్గమన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలంటే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్‌గా మార్చాలని, వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, హెల్పర్లు ప్రమోషన్లు వయో పరిమితి 50 సంవత్సరాలు పెంచాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని, 2017 నుండి పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని తదితర డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ పుంగనూరు ప్రాజెక్టు కార్యదర్శి లీలావతి, నాయకులు కల్పన, వీణ కుమారి, అమల ఐఎఫ్టియు కార్యదర్శి విజయ్ కుమారి, ప్రేమ కుమారి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వాడ గంగరాజు

వర్చువల్‌గా పలు పరిశ్రమలకు శంఖుస్థాపనలు

జిల్లా నుంచి పాల్గొన్న కలెక్టర్, జెడ్పీ చైర్మన్,ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి పలు పరిశ్రమలకు వర్చువల్ విధానం ద్వారా శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు మండలం 5 వెంకటాపురం వద్ద ఎఎస్ఈ, సిడిపి, ఏపిఐఐసి రూ.14.30 కోట్ల నిధులతో కొత్త ఇండస్ట్రియల్ పార్క్, 5 వెంకటాపురం అభివద్ధి పనులను వర్చువల్‌విధానం ద్వారా ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ ఇండస్ట్రియల్ పార్కు 67.91ఎకరాల విస్తీర్ణంలో 40 ఇండస్ట్రియల్ ప్లాట్స్ అందుబాటులోకి రానున్నది. తద్వారా జిల్లాకు పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు రానున్నాయి. చిత్తూరు జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, చిత్తూరు జోనల్ ఏపీఐఐసి సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు కోసం స్వీప్ యాక్టివిటీస్ : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఓటు హక్కు పొందేందుకు అర్హత ఉన్న వారిని ఓటరుగా నమోదు చేసేందుకు స్వీప్ యాక్టివిటీస్‌ను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణానంతరం రాజకీయ పార్టీల నుంచి అందుతున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో బిఎల్వోల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతున్నదని అన్నారు. ఒక వ్యక్తి ఐదు క్లయిమ్స్ కంటే ఎక్కువగా అప్లై చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటుహక్కు పొందేందుకు అర్హత ఉన్నా వారిని ఓటరుగా నమోదు చేసేందుకు స్వీప్ ఆక్టివిటీస్‌ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి తరపున సురేంద్ర కుమార్, బీజేపీ తరపున అట్లూరి శ్రీనివాస్, బహుజన సమాజ్ పార్టీ తరపున భాస్కర్, కాంగ్రెస్ పార్టీ తరపున పరదేశి వైఎస్ఆర్సిపి తరపున ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పోలీస్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

పోలీస్ మృతుల కుంటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అనారోగ్య కారణాలతో మృతిచెంది పోలీస్ కానిస్టేబుల్స్ ఇద్దరు సుందర్‌రాజ్, పురుషోత్తం కుటుంబాలకు జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి బుధవారం స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఒక్కో కుటుంబానికి రూ.50వేల చొప్పన ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా ఎస్పీ కుటుంబానికి భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

నిధులు లేక అభివృద్ధి చేయలేక....

సర్పంచ్ భిక్షాటన

ప్రజాశక్తి- గుడిపల్లి

మండలంలోని శెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ రీటా ఎల్లప్ప వినూతన్న రీతిలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. గ్రామాలను అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రావలసిన నిధులు సీఎం జగన్మోహన్ రెడ్డి ఇతర పథకాలకు వెచ్చించి పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ గ్రామల అభివద్ధి కుంటపడేలా చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యిందని, ప్రజలు అనారోగ్యం బాధ పడుతున్నారని, గ్రామాల్లో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధులను కూడా దారి మళ్లించి ఇతర పథకాల అవసరాల కొరకు ఖర్చు పెడుతుండడంతో ఇక గ్రామాలను అభివృద్ధి చేయలేక ఇలా గ్రామస్తుల నుంచి వారికి తోచిన ఆర్థిక సహాయం చేయవలసిందిగా ప్రతి ఇంటికి వెళ్లి భిక్షాటన చేయడం జరిగిందన్నారు.

స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ


రికార్డులు పరిశీలిస్తున్న డిఎస్పీ సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు పోలీస్ స్టేషన్‌ను పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాదికి ఒక్కసారి పుంగనూరు పరిసర ప్రాంతాల్లో జరిగిన నేరాలు, కేసులు నమోదు వాటి పరిష్కారాలపై రికార్డులను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. దీనిపై పలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగానే పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సిఐ రాఘవరెడ్డి, ఎస్సై సుకుమార్, సిబ్బంది పాల్గొన్నారు

రూ.10 లక్షలు సీఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి- నగరి : మండలంలోని అడవికొత్తూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వైస్ సర్పంచ్ వెంకటేశ్ మూడు నెలల క్రితం ఆకస్మికంగా గుండెపోటుతో మతి చెందాడు. దీంతో కుమారునితో పాటు అత్తమామలను చూసుకునే బాధ్యత వెంకటేశ్ భార్య అముదపై పడింది. అప్పటివరకు ఇంటికే పరిమితమైన ఆమె వ్యవసాయ పనులకు వెళ్లి కుటుంబ పోషణ చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కుటుంబపోషణ, అత్తమామల ఆరోగ్య ఖర్చులు అంటూ పెనుభారం మోయలేక ఆర్థికంగా చితికిపోయింది. ఆమె పరిస్థితి తెలుసుకున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజనసర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా నేనున్నానంటూ ఆమెకు భరోసా కల్పించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి సహాయనిధి విభాగానికి అముద పరిస్థితిని వివరించి రూ.10 లక్షల సాయం అందేలా చేశారు. బుధవారం తన నివాసం వద్ద అముదకు సీఎం సహాకనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ఎంపీపీ కన్నియప్ప, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో మాజీ మంత్రి పర్యటన



ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని మామడుగు పంచాయతీ పరిధిలోని కోటగురివేపల్లి, అప్పిశెట్టిపల్లి, మామడుగు, చెన్నారెడ్డిపల్లి, కంచిరెడ్డిపల్లి, దండపల్లి పంచాయతీ పరిధిలోని ఎగువ వేమనపల్లి, దిగువ వేమనపల్లి, నాగిరెడ్డిపల్లి, దండపల్లి, కురపల్లిలలో ఇంటింటికీ తెలుగుదేశం, బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మాజీ మంత్రి ఎన్.అమరనాథ రెడ్డి పర్యటించారు. మామడుగు, కంచిరెడ్డిపల్లి, దండపల్లిలలో పార్టీ జెండాను ఆయన ఎగురవేసి ప్రసంగించారు. వేమనపల్లిలో పలువురు వైసిపి నాయకులు జి. వెంకటరమణ, ఉమాపతి, దినేష్, సుబ్రహ్మణ్యం అమరనాథరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - రామకుప్పం: కుప్పం సాయిమాత సేవాట్రస్ట్, శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి దేవాలయ కమిటీ సహకారంతో బుధవారం పిఈఎస్ వైద్యశాల వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామాల నుండి 80 మంది కంటికి పరీక్షల చేయించుకన్నారు. వీరందరినీ వైద్యులు పరీక్షించి 13మందికి గాను శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. అంతేకాకుండా బిపి, షుగర్ పేషంట్స్‌కు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. డాక్టర్లు సౌమ్య, చైత్ర, అజీజ్, చంద్ర, పిఈఎస్ పిఆర్ఓ వెంకటేష్, రామచంద్రప్ప తదితులున్నారు.

వివరాల సేకరణ ఆర్‌టిఐతోనే సాధ్యం

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: ప్రభుత్వ ఆఫీసుల్లో ఏవిధమైన వివరాలు సేకరించాలన్న కష్టంగా ఉండేదని ఆర్‌టిఐతోనే సాధ్యమైందని ఇన్చార్జి ఎంపీడీవో సుధాకర్, ఎస్ఐ రామాంజనేయులు, విద్యుత్ ఏఈ రాజా అన్నారు. ఆర్‌టిఐ యూనియన్ ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఆర్‌టిఐ యూనియన్ నాయకులు, అధికారులు కలిసి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా యూనియన్ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, మున్నా అన్నదానం చేశారు. కార్యక్రమంలో సమాచారహక్కు చట్టం జాతీయ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డికె.కుమార్, సమాచార హక్కుచట్ట జాతీయ యూనియన్ అధ్యక్షుడు బండి పట్టాభిరెడ్డి, యూనియన్ సభ్యులు రాజేష్ కుమార్, రామ్‌రాజ్, వినోద్ కుమార్, దేవదాస్, ధనుంజయ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మున్నా పాల్గొన్నారు.

హెచ్ఐవి, టిబి పై అవగాహన పెంచుకోవాలి

ఐసిటిఎస్ కౌన్సిలర్ బాబు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: హెచ్ఐవి, టిబిలపై అవగాహన పెంచుకోవాలని ఐసిటిఎస్ కౌన్సిలర్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో హెచ్ఐవి, టిబిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాబు మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో గల్ల పరీక్షలు చేసుకోవాలన్నారు. హెచ్ఐవి అంటువ్యాధి కాదని రక్తమార్పిడిలో ఏర్పడ్డ వైరస్ వలన హెచ్ఐవి సోకుతుందని దీనికి పలు జాగ్రత్తలు పాటించాలని పరీక్షల్లో వ్యాధినిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రిలోనే తగిన మందులు అందివ్వడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు సుకన్య, కోకిల, కష్ణ, దుర్గాప్రసాద్, ప్రసన్న, శ్యామల, అనిత పాల్గొన్నారు.

1న డయల్ యువర్ ఈవో

ప్రజాశక్తి - తిరుమల: డయల్ యువర్ ఈవో కార్యక్రమం డిసెంబరు ఒకటో తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు అని, ఇందుకు భక్తులు 0877-2263261 నెంబరు సంప్రదించవల్సిందిగా తెలిపారు.

సమస్యల పరిష్కారానికే సర్వసభ సమావేశం: ఎమ్మెల్యే

భార్యల స్థానంలో భర్తలు హాజరు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

ప్రజాసమస్యలను పరిష్కరించడం కోసమే మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు తెలిపారు. బుధవారం మండల కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం ఇంచార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని ప్రజాసమస్యలను పరిష్కరించే అందుకోసం మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నామని గ్రామాల్లోని నీటి కొరత, మురికి కాలువలు శుభ్రం, అర్హత గల పేదవారికి సంక్షేమఫలాలు అందించే విషయాలపై చర్చించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం మండల సర్వసమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశాలకు కొందరు ప్రజాప్రతినిధులు హాజరుకావడం లేదని దీనిపై వారికి సమాచారం అందించి సమావేశానికి హాజరయ్యే విధంగా చూడాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నారి సోమశేఖర్, కోఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, ఇంచార్జ్ తహశీల్దార్ అనిల్ కుమార్, ఏఈలు, మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

భార్యల స్థానాల్లో భర్తలు.

భార్యల స్థానాల్లో భర్తలు...

బుధవారం జరిగిన మండల సర్వ సమావేశానికి భార్యల స్థానాల్లో భర్తలు హాజరయ్యారు. ఇది ఏమీ పట్టిపట్టనట్లు అధికారులు మౌనం పాటించారు. ఈసమావేశానికి హాజరు కావడమేకాక అటవీశాఖ వారు ఏనుగులను నియంత్రిస్తున్నట్టు తెలపగా ట్రాకర్స్‌కి అన్యాయం జరుగుతుందని మొగిలి ఎంపీటీసీ భర్త సమావేశంలో ప్రశ్నించడంపై పలువురు ప్రజాప్రతినిధులు అవాక్కయ్యారు. దీనిపై అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. తరచూ ఎంపిటిసిలు, సర్పంచుల విధులను నిర్వర్తించాల్సిన వారికి బదులుగా వారి భర్తలు పాల్గొనడం నిత్యం చర్చనీయాంశంగానే మారుతోంది.

జీవాల పెంపకంలో అవగాహన అవసరం

పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ ప్రభాకర్

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: సన్న జీవాలు పెంపకంలో రైతులు అవగాహన పెంచుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ ప్రభాకర్ అన్నారు. గంగాధరనెల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పశుసంవర్ధకశాఖ ఏడీ మురళి మోహన్ ఆధ్వర్యంలో సన్న జీవాల పెంపకంలో మెలకువలు, మేలైన యాజమాన్యంపై పెంపకందారులకు ఒక్కరోజు శిక్షణను అందించారు. ఈసందర్భంగా జెడి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో ఎన్సీడీసీ లోన్, ఎన్ఎల్ఎం లోన్, చాఫ్ కట్టర్స్, టిఎంఆర్ దాణా పెంపకందారులకు సదుపాయం అందుబాటులో ఉందన్నారు. మొబైల్ వెటర్నరీ క్లినిక్‌ను రైతులు, పెంపకం దారులు, సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పుత్తూరు డీడీ డాక్టర్ గోవిందయ్య, ప్యాపిలి ఏడి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, చిత్తూరు ఏడి డాక్టర్ చంద్రశేఖర్, గంగాధరనెల్లూరు ఏడి డాక్టర్ మురళీమోహన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జేడీ డాక్టర్ ప్రభాకర్

'జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి'

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాష్ట్రాభివృద్ధి ఒక్క జగనన్నతోనే సాధ్యమని మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోపిశెట్టిపల్లి, లక్ష్మీరాజపేట పంచాయతీల్లో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ చిన్ని, ఎంపీటీసీ మురగయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం జేసీఎస్ మండల కన్వీనర్ పురంధర్ ఆధ్వర్యంలో పతాకాన్ని ఆవిష్కరించి గడప గడపకు వెళ్లి సంక్షేమ సారథి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించారు. అలాగే లక్ష్మీరాజపేట పంచాయతీ కార్యలయంలో సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, వైస్‌సర్పంచ్ మోహన్, మాజీ సర్పంచ్ అంకయ్య, జేజేలురెడ్డి, సురేష్, మాసలామణి, ఎంపీడీవో మోహన్ మురళి, ఈవొపీఆర్డీ లక్ష్మీపతి పాల్గొన్నారు.

చౌడేపల్లి: మండలంలోని పంచాయతీ కేంద్రమైన దుర్గసముద్రం గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల వైసిపి అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు ప్రసంగిస్తూ రాష్ట్రంలో ప్రజాసంక్షేమం రాష్ట్ర అభివృద్ధి సమపాలల్లో జరగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉండాలన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన తారు రోడ్డు సౌకర్యం, మంచినీటిని కల్పించిన ఘనత రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికే దక్కిందన్నారు. అలాంటి వ్యక్తులను మరల మనం గెలిపించుకుంటే మరింత సంక్షేమం అభివద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో వైసిపి జెండాను ఆవిష్కరించారు. మండల ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్, సర్పంచ్ సరస్వతమ్మ హరినాథ్, మండల సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ, చెంగారెడ్డి అమర్నాథ్ మాజీ సర్పంచ్ వెంకటరమణ పాల్గొన్నారు.

రైతులే గుణపాఠం చెబుతారు

రైతన్నలకు అండగా బీసీవై పార్టీ : రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి- పుంగనూరు

పుంగనూరు నియోజకవర్గంలో రైతులే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి గుణపాఠం చెబుతారని బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. గోపిశెట్టిపల్లి గ్రామ రైతులకు అండగా ఉంటానని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రత్యేకంగా పుంగనూరు నియోజకవర్గంలో రైతులను ఇబ్బందులు పెడుతూ తీసుకున్న భూములకు పరిహారమే కూడా ఇవ్వడం లేదు. ఎన్నికలు త్వరలో ఉన్నాయని పుంగనూరులో అనేక ఫ్యాక్టరీలు, ప్రాజెక్టులు అంటూ రైతుల భూములు తీసుకొని పరిహారం ఇవ్వకుండా వేధించడం దారుణమని ఖండించారు. మండలంలోని గోపిశెట్టిపల్లె, మేలుందొడ్డి, ఆరడిగుంట ప్రాంతాల్లో జిక్సన్ పైపులు ఫ్యాక్టరీ, గాయత్రి సిలిండర్ల ఫ్యాక్టరీ, సుగాలిమిట్ట వద్ద బ్యాటరీ తయారీల పరిశ్రమల అంటూ మంత్రి ప్రకటనలు చేయడం, శంకుస్థాపనలు చేయడం తప్ప ఇంతవరకు ఒక్కపని కూడా ప్రారంభం కాలేదని విమర్శించారు. ప్రస్తుతం 800 ఎకరాల్లో గోపిశెట్టిపల్లి వద్ద జర్మన్ పెప్పర్ బ్యాటరీ బస్సులు లారీల తయారీ ఫ్యాక్టరీ అంటూ వ్యవసాయ పొలాలను రైతుల నుంచి బలవంతంగా తీసుకునే పనులు జరుగుతున్నాయని, రైతులు ఎవరు భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేరన్నారు. నేతుగుట్లపల్లి, ఆవులపల్లి, రొంపిచర్ల మండలాల్లో ప్రాజెక్టుల కోసం భూములు తీసుకొని రైతులకు పరిహారం ఒక్క పైసా కూడా ఇవ్వకుండా మంత్రి పెద్దిరెడ్డి కాంట్రాక్ట్ పనులు చేసుకుని రైతుల నోట్లో మట్టి కొట్టారని అన్నారు. రైతులకు పరిహారం ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడడం, బలవంతంగా లాక్కొని ప్రయత్నాలు చేస్తే బీసీవై పార్టీ రైతులకు అండగా ఉండి పోరాటానికి సిద్ధంగా ఉంటుందని చెప్పారు.

'షాదీ మహల్'కు భూమిపూజ

ప్రజాశక్తి- చౌడేపల్లి: వైసిపి రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి షాదీ మహల్ నిర్మాణంకు భూమిపూజ చేశారు. చౌడేపల్లి నుంచి చెడుగుట్లపల్లికి వెళ్లే మార్గంలో ప్రభుత్వ నిధులు రూ.85లక్షలతో మంజూరైన షాదీమహల్‌కు బుధవారం పెద్దిరెడ్డితో పాటు జెడ్‌పిటిసి దామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తిలు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో చిత్తూరు రాజంపేట వైసీపీ యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్, ఉపసర్పంచ్ అల్తాఫ్, పట్టణంలోని రెండు మసీదుల ముత్తువలీలు, మైనార్టీ నాయకులు మహమ్మద్, అలీ సద్దాం పాల్గొన్నారు.

'సంకల్ప్ యాత్రను జయప్రదం చేద్దాం'

ప్రజాశక్తి-పెద్దపంజాణి : మండలంలోని గ్రామ పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్రను విజయవంతం చేసేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు కషి చేయాలని ఎంపీపీ రెడ్డప్ప బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలలో విక్సిత్ భారత్, సంకల్ప్ యాత్ర కార్యక్రమాలను ఆయా పంచాయతీల్లో గ్రామ కార్యదర్శులు నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించి నిర్వహించాలని కోరారు. గ్రామ సచివాలయాలలోని అన్ని శాఖల సిబ్బంది వాలంటీర్లు ఈ కార్యక్రమాల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు.

'ఓటు హక్కు' ప్రతి పౌరుడి బాధ్యత

ఓటు ప్రాముఖ్యతను వివరిస్తున్న ప్రిన్సిపాల్

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఏర్పాటు చేసిన 'ఓటు హక్కు – పౌరుని బాధ్యత' అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ కలెక్టర్ భవాని పాల్గొని మాట్లాడారు. ఓటరుగా నమోదు కావడం, ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలియజేశారు. ఓటరుగా నమోదు కావడానికి ఓటరు హెల్ప్‌లైన్ యాప్, వెబ్సైటు ద్వారా చాలా సులభంగా నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి, ఎంఈఓలు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులురెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయరెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైద్యాధికారులు నిత్యం అందుబాటులో ఉండాలి

వైద్యాధికారులతో చర్చిస్తున్న సీహెచ్సీ వైస్ చైర్మన్ బాలాజీ

ప్రజాశక్తి- కార్వేటినగరం: వైద్యాధికారులు నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని సీహెచ్సీ అభివద్ధి కమిటీ వైస్‌చైర్మన్ ఆర్.బాలాజీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీహెచ్సీని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి 50 పడకల ఆస్పత్రిని తీసుకొచ్చారని, అలాంటి సీహెచ్‌సిలో రోగులకు సరైన వైద్యసేవలు అందడం లేదని విమర్శలు వస్తున్నాయని చెప్పారు. అలాంటివి పునరావత్తం కాకుండా చూడాలని ఆదేశించారు. రాత్రి పూట కూడా సిబ్బందితో పాటు ఒక వైద్యాధికారి తప్పక అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అలా కాకుండా రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం అందినా వెంటనే జిల్లా అధికారుల దష్టికి తీసుకెళ్లి కఠినచర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు వైద్యసిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డాక్టర్ గోపినాథ్, డాక్టర్ మురళీ, పలువురు వైద్య సిబ్బంది ఉన్నారు.

గ్రామాల్లో నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

ప్రజాశక్తి- యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ 104 సంచార వైద్యసేవలు కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తున్నట్లు డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ పేర్కొన్నారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నారాయణరెడ్డి కండ్రిగ గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ కార్యక్రమం జరిగిందన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి నెలా ప్రతి పంచాయతీలోనూ రెండుసార్లు 104 ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో దీర్ఘకాలిక వ్యాధులైన అధిక రక్తపోటు, చక్కెరవ్యాధి, థైరాయిడ్ లాంటి జబ్బులకు పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను వారి గ్రామాల్లోనే ఉచితంగా అందిస్తున్నామన్నారు. సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో 14రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తామని, అలాగే 17రకాల మందులు పంపిణీ చేస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెల్త్ సూపర్వైజర్ అనసూయమ్మ, ఎంఎల్పీహెచ్‌ఓ దుర్గా ప్రసన్న, మెయిల్ హెల్త్‌వర్కర్ సురేంద్రనాథ్ రెడ్డి మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

ప్రజలకు వైద్యం చేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ నాయక్

జనరల్ న్యూస్

పొంచి ఉన్న ప్రమాదం

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- వెదురుకుప్పం : వస్తున్నది వర్షాకాలం... ఎవరైనా తెలీక అటువైపుగా వెళితే ఇక అంతే. వర్షాకాలంలో భూమిలో తేమ శాతం ఎక్కువ ఉంటుంది. దీనికి తోడు విద్యుత్ స్తంభం చుట్టూ తీగలు అల్లుకొని మెయిన్ కరెంటు తీగలపై ఉన్నాయి. ఇది తెలీని స్థానికులు ఎవరైనా అటువైపుగా వెళితే విద్యుత్‌షాక్‌కు గురయ్యే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నారు. విద్యుత్ స్తంభాలకు చెట్ల తీగలు తరచూ చుట్టుకుని, పొదలు పెరుగుతున్నా స్థానిక విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వెదురుకుప్పం మండలం, మాంబేడు వద్ద ఉన్న విద్యుత్ స్తంభం చూడండి ఎలా మొక్కలు, తీగలతో నిండిపోయి ఉందో.. పాడి పశువులు, స్థానికులు ఎవరైనా అటువైపు వెళ్లి ప్రాణనష్టం జరిగేవరకు విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జెసిబిల బ్యాటరీలు చోరీ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లంలో జేసీబీ బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. మొత్తం 9జేసీబీలలోని బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయినట్లు యజమానులు పోలీసుఉ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇందులో శ్రీ వరసిద్ధి వినాయక ఎర్త్ మూవర్స్‌కి చెందిన రెండు జేసీబీల బ్యాటరీలు మంగళవారం రాత్రి చోరీ జరిగినట్లు తెలిపారు.

టిడిపి కార్యకర్త మృతికి సంతాపం

ప్రజాశక్తి - రామకుప్పం: రామకుప్పం మేజర్ గ్రామ పంచాయతీ, కెంపసముద్రం గ్రామనికి చెందిన టిడిపి కార్యకర్త సాకల గంగోజమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతి పట్ల టీడీపీ మండల నాయకులు సంతాపం తెలిపిపి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మేరకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. బూత్ కన్వీనర్ మునిరత్నం, కోఆర్డినేటర్ కోదండ రామిరెడ్డి, ఏజి గంట్లరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ వెంకట రమణ, అదిల్, బిఎల్ఏ కె.వెంకట రమణ, ఐటిడిపి సురేష్, చంద్రశేఖర్, జయప్ప, కృష్ణ, రమేష్ బాబు, రఘునాథప్ప, వేణుగోపాల్ నాగరాజు, శ్రీనివాసులు ఉన్నారు.

72 ప్రాథమిక పాఠశాలలకు

పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని 72 ప్రాథమిక పాఠశాలలకు బుధువారం గ్రంథాలయ పుస్తకాలను తెలుగు సాహిత్యా సాంస్కతిక సమితి, జాయిన్ ద డాట్ సంస్థ వితరణ చేపట్టారు. పెద్దబాలశిక్ష, బోమ్మల భారతం, బొమ్మల రామాయణం, బొమ్మల భాగవతం, హరికిషన్ గారి హాస్య పుస్తకాలు, బొమ్మల పంచతంత్రం, పిల్లలు మెచ్చిన కథలు వంటి పుస్తకాలను సమితి నిర్వాహకులు తులసీనాథం నాయుడు, ధనంజయులు అందజేశారు. దాతలను బైరెడ్డిపల్లి ఎంఈఓలు సాయిలీల, సుబ్రమణ్యంను సత్కరించి కతజ్ఞతలు తెలియజేశారు. జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విశ్వనాథ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బైరెడ్డిపల్లి, గంగవరం, పలమనేరు మండలాలకు చెందిన సిడబ్ల్యు.ఎస్.ఎన్ వీల్ ఛైర్స్, ఆట పరికరాలను జాయిన్ ద డాట్ సంస్థ బహుకరించారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE OF KUPPAM
I.A.No.713 OF 2022
O. S. No. 119 OF 2022

Between:
B. Srinivasulu ....Petitioner/ Plaintiffs
And:
Venkatesu and others ..... Respondents /Defendants

NOTICE TO RESPONDENT No. 3

Nambala Venkataraju aged 56 years,
Son of Ramaraju, D. No. 12-155/a,
Tank Road, Punganuru town and post,
Chittoor District.

Take notice that the above plaintiff filed PETITION to implead you as party to the suit, if you have any objection or claim you are hereby directed to file the same before the court. The petition is posted to **01/12/ 2023 at about 10-30 a.m**. for your appearance. You are hereby called upon to appear either personally or your advocate without fail, failing which the matter will be decided ex-parte

-By order of the court-
Sd/- K. UDAYA KUMAR.
ADVOCATE FOR THE PLAINTIFF.
KUPPAM 517425. A.P.
PH: 9440449496

IN THE COURT OF THE Addl. JUNIOR CIVIL JUDGE-CUM VII ADDL. METROPOLITAN MAGISTRATE R.R. DISTRICT AT :: HAYATH NAGAR
O. S. No: 294 of 2020

Between:
Gona Surender Rao ... Plaintiff
AND
Siddabattuni Ravindranath & Another ... Defendants

To, Siddabattuni Ravindranath, S/o. S. Durgaiah, aged about 67 years, Occ: Retd. Employee, R/o. H.No. 23-8-126/3, Kiran Apartments, Royal Nagar, RC Road, Tirupati, Chittur District, Andhra Pradesh-517501.

Please take notice that the Plaintiff filed Suit for Declaration and consequential Injunction in respect of, the suit schedule property (i.e., Plot No.28/4, admeasuring 400 Syds in Sy No.92, at Turkayamjal Village, Abdullapurmet Rev Mandal, R.R.District) against you. The said matter is posted to **12-12-2023** for your appear ance before the Hon'ble Addl. Junior Civil Judge Cum VII Addl. Metropolitan Magistrate, Ranga Reddy District at Hayath Nagar at **10.30** a.m. either in person or through authorized Advocate. If you fail to attend before the Hon'ble Court on that date, the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//

T. Srinivasa Murthy,
Adella Shanthi &
Pittala Om Prakash
Advocates
3-5-1107/5 & 6, 4th Floor,
Narayanaguda, Hyderabad-29.
Ph.:24757042, 9396549089

Hyderabad,
Dt:29-11-2023.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE :: PUTTUR
O.S. No. 93 / 2023

BETWEEN:-
G. Kiran ..... Plaintiff
And:-
Pattem Kodandapani .....Defendant

Summons to the Defendant

To
Pattem Kodandapani,
S/o Pattem Ramaiah, Employee in TTD and Cultivation, Residing at V.M.Puram Village, Mambedu Post, Karvetinagaram Mandal, Chittoor District.
Sir,

Please take Summons that the plaintiff filed the above suit for recovery suit debt against you; you are intentionally evading to receive the suit summon through court process, if you have got any objection you may appear before this Hon'ble Court at 10.30 A.M. on 04-12-2023 either in person or through an advocate and file your objection, if you fail to do so the matter will be decided exparte.

// by court order //
D. SESHACHALAM,
ADVOCATE / NOTARY,
PUTTUR,
CELL : 9440934553.